క్లుప్తంగా

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరిటౌన్ : చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద డాక్టర్ జడల అమరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని స్వచ్ఛంద, వ్యాపార సంస్థలు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏవి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్, ఆంజనేయులు, జనగామ పాండు, సుబ్బురు బీరు మల్లయ్య మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

భువనగిరి టౌన్ : భువనగిరి కోర్టు ఆవరణలో శుక్రవారం బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. 136 మంది న్యాయవాదులకు 133 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి జిట్టా భాస్కర్ రెడ్డి తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులుగా వల్లందాస్ వెంకటయ్య గౌడ్, డాక్టర్ బొల్లెపల్లి కుమార్ గెలుపొందారు. ఉపాధ్యక్షురాలిగా వై రేణుక, కోశాధికారిగా ముద్దసాని చంద్రశేఖర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా సిహెచ్ ఐలయ్య, గ్రంథాలయ కార్యదర్శిగా సామ రాజేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యుడిగా రాకేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని పలు వురు న్యాయవాదులు, సిబ్బంది సన్మానించారు.

ప్రజా ధర్నాను జయప్రదం చేయాలి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన ప్రజా ధర్నాను జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ప్రజా ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పోతగల్ల నర్సింహ, గోరుకంటి ముత్యాలు, గోరుకంటి నవీన్, మహేశ్, పగడాల సతీష్, సురేశ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంగెం కృష్ణకు సన్మానం



సంగెం కృష్ణను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

భూదాన్‌పోచంపల్లి : ఇటీవల హైదరాబాద్ శివారులోని దుండిగల్‌లోని గణపతి సచ్చిదానంద స్వామిజీ ఆశ్రమం ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన భగవద్గీత శ్లోకాల పఠనం పోటీల్లో పట్టణ కేంద్రానికి చెందిన సంగెం కృష్ణ పాల్గొన్నారు. పోటీల్లో ఆయన విశేష ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్ అందుకున్నారు. శుక్రవారం శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సంగెం కృష్ణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కండేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భారత అంజనేయులు, ప్రధానకార్యదర్శి అంకం యాదగిరి, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, గుర్రం కృష్ణ, మెరుగు యతీనందం, నక్క రాంచంద్రం, రుద్ర బాలరాజు, పెండెం పాండు, దోర్నాల గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పుపై హర్షం

మోత్కూరు : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి భూములపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై పలువురు బీఆర్‌ఎస్వీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో బీఆర్‌ఎస్వీ నాయకులు జంగ శివ, పబ్బు ప్రవీణ్, జిట్ట సాయికుమార్, గనగాని రాజేష్, దాసరి నరేష్, నవీన్, మచ్చగిరి, అశోక్ తదితరులున్నారు. సుప్రీం కోర్టు స్టే ఇవ్వడంపై బీజేపీ మండల అధ్యక్షుడు గూదె మధుసూదన్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

ప్రమాదకరంగా మూలమలుపులు



భట్టుగూడెం చెరువుకట్టపై ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు



బ్రాహ్మణపల్లి వద్ద ప్రమాదకరంగా మలుపు

- కానరాని హెచ్చరిక బోర్డులు
- తరచూ ప్రమాదాలు

బీబీనగర్ : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లపై ఉన్న మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. కనీసం సూచికబోర్డులు కూడా లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరగుతున్నాయి. దీంతో ఆయా రోడ్లలో ప్రయాణించాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. ప్రధానంగా బీబీనగర్– నాగిరెడ్డిపల్లి, జంపల్లి – మామిండ్లగూడెం, గుర్రాలదండి– భువనగిరి, అవుషాపూర్– రాయరావుపేట, జమీలాపేట, బీబీనగర్– పడమటిసోమారం, వెంకిర్యాల, బీబీనగర్– ముగ్దుంపల్లి మార్గాల్లో ఉన్న మూలమలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. సూచిక బోర్డులు లేకపోవడంతోపాటు రోడ్ల వెంట ఏపుగా పెరిగిన కంపచెట్లతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని పలువురు వాహనదారులు వాపోతున్నారు.

ఇటీవల జరిగిన ప్రమాదాలు..

బీబీనగర్– నాగిరెడ్డిపల్లి మార్గంలో ఇటీవల కాలంలో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో 5గురు యువకులు మృతి చెందారు. మరి కొందరు క్షతగాత్రులుగా మారారు. భట్టుగూడెం చెరువు కట్టపై గల మూలమలుపు వద్ద ఇటీవల రెండు కార్లు అదుపు తప్పి చెరువులోకి దూసుకుపోయాయి. బైక్ అదుపు తప్పి పడిపోవడంతో ఒకరు మృతి చెందారు. బీబీనగర్ నుంచి పోచంపల్లికి వెళ్లే ప్రదాన రహదారి మార్గంలోని రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామ సమీపంలో గల మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న బస్సును తప్పించబోయి బైక్‌పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు కిందపడి మృతి చెందారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూలమలుపుల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, కంప చెట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రాణాలు పోతున్నాయి



మండలంలోని బీబీనగర్– నాగిరెడ్డిపల్లి రహదారి మార్గంలో గల మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. భట్టుగూడెం చెరువుకట్టపై రెండు చోట్ల అత్యంత ప్రమాదకరంగా మలుపులు ఉన్నాయి. కట్టకు ఇరువైపులా రక్షణ చర్యలు చేపట్టేందుకు నిధులు మంజూరైన కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు జరగడం లేదు. పలుమార్లు అధికారులకు విన్నివించినా ఫలితం లేదు.

– గోరుకంటి బాలచందర్, మాజీ ఎంపీటీసీ, చిన్నరావులపల్లి

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



తుర్కపల్లిలో పంట నష్టపోయిన రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

యాదగిరిగుట్ట: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఆమె పర్యటించారు. అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేతికొచ్చిన పంటలు అకాల వర్షాలకు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుభరోసా ఇవ్వలేదన్నారు. ఇప్పుడైనా రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. తుర్కపల్లి మండలంలో అధికంగా పంట నష్టం అధికంగా ఉందన్నారు. ఆమెవెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహరెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు రహమత్, యాకూబ్, మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, భానోత్ భాస్కర్‌నాయక్, నల్ల శ్రీకాంత్, పుట్ట సాయి పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూములు అమ్మితే సహించం

ఆలేరురూరల్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మితే సహించేది లేదు అని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి మూర్ఖత్వపు ఆలోచనలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 16 నెలల కాంగ్రెస్ పాలనలో ఏ రంగం తీసుకున్నా రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు కుదేలవుతుండటం బాధాకరమన్నారు. బీఆర్‌ఎస్‌ను టార్గెట్ చేయడమే తప్పా రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందిద్దామన్న సోయి లేదని విమర్శించారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేశం, మొరిగాడి వెంకటేష్, కొలుపుల హరినాథ్, అడెపు బాలస్వామి, బేతిరాములు, బింగి రవి, ఎసీరెడ్డి మహేందర్‌రెడ్డి, రచ్చ రామ్‌నర్సయ్య, శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలి



పీఎం, ఏపీ, బీహార్ సీఎంల దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ముస్లిం సంఘాల నాయకులు

భువనగిరిటౌన్ : వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పలు ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో పట్టణం లోని అంబేద్కర్ చౌరాస్తా వద్ద శుక్రవారం నిరసన శుక్రవారం తెలిపారు. నిరసనకు గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, దళిత సంఘాల ఐక్యవేదిక ప్రతినిధి బర్రె జహంగీర్ మద్దతు తెలిపి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కేవలం ముస్లిం సమాజాన్ని టార్గెట్ చేస్తూ ముస్లింల మత స్వేచ్ఛ హక్కులను హరించే విధంగా వక్ఫ్ సవరణ బిల్లును అర్ధరాత్రి దాటిన తరువాత ఉభయ సభల్లో పాస్ చేయడం దురదృష్టకరమన్నారు. ఏపీ, బీహార్ సీఎంలు చంద్రబాబు నాయడు, నితిష్ కుమార్‌లు బిల్లుకు మద్దతు తెలిపి ముస్లింలను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లి మైనార్టీ సంఘాల నాయకులు ఎండీ అతహర్, ఇంతియాజ్, లయిక్ అహ్మద్ ఆబెద్ అలీ, ఎండీ ఇస్తియాక్ అహ్మద్ రఫీవుద్దీన్, అమానతుల్లా, బుర్హన్ షరీఫ్, ఇమ్రాన్ ఖాన్, అక్రమ్ నేహాల్ హఫీజ్, జకీర్ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తాం



తుర్కపల్లిలో నేలరాలిన మామిడికాయలను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకుంటామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారు. తుర్కపల్లి మండలంలోని తుర్కపల్లి, మంచిరోనిమామిళ్ల, దయ్యంబండాతండాలో శుక్రవారం శుక్రవారం ఆయన పర్యటించారు. అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. కలెక్టర్ హనుమంతరావుకు ఫోన్ చేసి నష్టపోయిన పంటల వివరాలు సేకరించి ఆ నివేదికను ప్రభుత్వానికి అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయన వెంట మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ చైతన్యరెడ్డి, తహసీల్దార్ దేశ్యానాయక్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం): ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పల్లెర్ల, లింగరాజుపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్ తండ నర్సింహ, తహసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీఓ రాములు నాయక్, ఆర్‌ఐ వై. మల్లిఖార్జున రావు, ఏఓ బి. పూజ, ఏఈఓ సరిత, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, సీఈఓ యాస కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జై బాపు, జై భీం, జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా జై బాపు, జై భీం, జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కండడి అనంతరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మహిళా విభాగం మండల అధ్యక్షులు దొంతరబోయిన నవ్య, నాయకులు బత్తిని ఉప్పలయ్య, దిగోజు నర్సింహచారి, కట్టెకోల హన్మంతు గౌడ్, నాగం లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపేందుకే సన్నబియ్యం పంపిణీ

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



ఆత్మకూరు(ఎం) : సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



చౌటుప్పల్ : సన్న బియ్యం పంపిణీ చేస్తున్న జెడ్పీ సీఈఓ శోభారాణి

ఆత్మకూరు(ఎం): పేదలు కడుపునిండా భోజనం చేసేందుకే సీఎం రేవంత్ రెడ్డి తెల్లకార్డు రేషన్‌దారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ శ్రీరాములు, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, వైస్ చైర్మన్ గందమల్ల జహంగీర్, తహసీల్దార్ వి.లావణ్య, ఎంపీడీఓ రాములు నాయక్, ఆర్‌ఐ వై. మల్లిఖార్జునరావు, ఎంపీఓ పద్మావతి, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ చరిత్రలో నిలుస్తుంది

బొమ్మలరామారం : సన్నబియ్యం పంపిణీ చరిత్రలో నిలుస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సన్న బియ్యం పంపణి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజల ఆకలి తీర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్, రాంపల్లి మహేష్ గౌడ్, ఈదమ్మ, దేవస్థాన కమిటి చైర్మెన్ పండుగ రాజు, డీలర్ బేతాల సంధ్య శ్రీనివాస్, మర్రి భగవంత రెడ్డి, కృష్ణారెడ్డి, ఈశ్వర్ పాల్గొన్నారు.

గుండాల : ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్ కోరారు. శుక్రవారం మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలోని రేషన్ దుకాణం వద్ద సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ద్యాప కృష్ణారెడ్డి, చిందం ప్రకాష్, ఎండీ షర్ఫోద్దీన్, రాజారత్నం, దార సైదులు, యాస భాషిరెడ్డి, ఇమ్మడి దశరథ గుప్తా, బండారు వెంకటేషం, దుంపల శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ఆరూర్, వెల్వర్తి గ్రామాల్లోని రేషన్ దుకాణాల వద్ద శుక్రవారం సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు వాకిటి అనంతరెడ్డి, పోలేపాక యాదయ్య, నర్సింహా, సుక్క ముత్యాలు, ఉక్కుర్తి స్వామి, ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య, కల్కురి చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి నరేందర్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్: మండలంలోని సాయిగుడెం గ్రామంలోని రేషన్ దుకాణం వద్ద శుక్రవారం బీజేపీ నాయకులు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒకేదేశం – ఒకే ఎన్నిక మండల కన్వీనర్ బైరి మహేందర్‌గౌడ్, బైరి నర్సయ్య, కుండె గణేష్, శ్రీధర్, శివకుమార్ పాల్గొన్నారు.

సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ : రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్నబియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని రేషన్ దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీని పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలందరూ సన్న బియ్యం తినాలన్న లక్ష్యంతో ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని రామ్‌నగర్‌లో రేషన్ దుకాణం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి పరిశీలించారు. ప్రభుత్వం నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తుందని.. రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆర్డీఓ కృష్ణారెడ్డి, తహసీల్దార్ వి. లావణ్య, ఆర్‌ఐ వై. మల్లిఖార్జునరావు, రేషన్ డీలర్లు శోభ, వెంకన్న తదితరులు ఉన్నారు.

కనులపండువగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం



భూదాన్‌పోచంపల్లి : పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లి గ్రామంలోని శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం యంత్ర, కలశ ప్రతిష్ఠాపన, బలిహరణం, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి సౌజన్యంతో భక్తులకు మహాన్నదానం నిర్వహించారు. వేడుకల్లో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అనిరెడ్డి జగన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలతమల్లారెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, కందాడి సత్తిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, బత్తుల శ్రీశైలంగౌడ్, బాత్క లింగస్వామి, చిల్వేరు బాలనర్సింహ, మాజీ సర్పంచ్‌లు కంటె రాములు, యాట కైలాసం, సామల మల్లారెడ్డి, కందాడి రఘుమారెడ్డి , కట్కూరి పాండు, భూర్గు భానుచందర్, సిల్వేరు నర్సింహ, బద్దం లక్ష్మారెడ్డి, సింగం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి అనుబంధ దేవాలయంలో శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ కార్య నిర్వహణాధికారి మోహన్ బాబు, ధర్మకర్తలు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం



కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మండలానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సి.లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు కర్నాటి లింగస్వామి, దిండిగాల సత్తయ్య, పెద్దగోని వెంకటేశం, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, ఎండీ రెహాన్, గోదాసు పృథీరాజ్, పున్న రమేష్, గుత్తా నర్సిరెడ్డి, బత్తుల క్రిష్ణగౌడ్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, జినుకల ప్రభాకర్ పాల్గొన్నారు.

దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపావద్దని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం కక్కిరేణి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు పండించిన ప్రతీగింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్ నాయక్, ఏఓ ఎజాజ్‌అలీఖాన్, ఏపీఎం రాంప్రసాద్, సింగిల్‌విండో డైరెక్టర్ పిట్ట రాంరెడ్డి ,జినుకల ప్రభాకర్, పిట్ట వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్లపై చర్య తీసుకోవాలి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో తీసుకుంటున్న ముందస్తు అడ్మిషన్లపై చర్య తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బుర్రు అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరానికి ముందుగానే బుక్స్ కొనాలని పిల్లల తల్లిదండ్రులపై పాఠశాల యాజమాన్యం ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ఆయన వెంట ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పెరిక రాకేష్, ప్రశాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ



సంగెం వద్ద లో- లెవల్ బ్రిడ్జి పైనుంచి ప్రవహిస్తున్న వరద

వలిగొండ : హైదరాబాద్‌లో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మూసీ నదికి వరద ప్రవాహం పెరిగింది. మండలంలోని సంగెం వద్ద గల లో లెవల్ బ్రిడ్జి పైనుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో బ్రిడ్జిపైకి భారీగా గుర్రపుడెక్క వచ్చి చేరడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వంతెన వద్ద ఎలాంటి ప్రమాదా లు జరుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పోలీస్ అమరవీరులకు నివాళి



ఆత్మకూరు(ఎం): ఎస్‌ఐ, కానిస్టేబుల్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎస్‌ఐ కృష్ణయ్య

ఆత్మకూరు(ఎం): జానకీపురం వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన ఎస్‌ఐ డి. సిద్దయ్య, కానిస్టేబుల్ సీహెచ్ నాగరాజు చిత్రపటాలకు శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ ఎస్. కృష్ణయ్య, ఏఎస్‌ఐ కేశవరెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు మల్లేష్, యాకూబ్‌ఖాన్, సిబ్బంది శివ, రామచంద్రయ్య, ప్రేమలత, ప్రియాంక, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రవాణా ఖర్చులు అందజేత

గుండాల : బస్సు సౌకర్యం లేని ప్రాంతాల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులకు అందజేసే రవాణా ఖర్చులను శుక్రవారం సీఆర్‌పీ లింగయ్య పలువురు విద్యార్థులకు అందజేశారు. గుండాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న మండలంలోని గంగాపురం గ్రామానికి చెందిన అల్వాల దుర్గాప్రసాద్, అల్వాల కావ్య, అల్వాల కల్పన, అల్వాల సారికలకు 10 నెలల రవాణా ఖర్చులు రూ.6 వేలను అందజేసినట్లు ఆయన తెలిపారు.

బాధ్యతల స్వీకరణ



శ్రీనివాస్‌రెడ్డి

సంస్థాన్‌నారాయణపురం: మండల తహసీల్దార్‌గా శ్రీని వాస్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లో పని చేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన కృష్ణ బదిలీపై వెళ్లారు.

మహిళా డిగ్రీ కళాశాలను తీసుకొచ్చేందుకు కృషి చేయాలి

మోత్కూరు : యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి తరలించిన మహిళా డిగ్రీ కళాశాలను తిరిగి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరుతూ కళాశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు కాసగాని ఆంజనేయులు, అధికార ప్రతినిధి స్వరూప, ఆర్గనైజింగ్ సెక్రెటరీ హన్మంతు, స్వేరో పేరెంట్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి నర్సయ్య శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు వినతి పత్రం అందజేశారు. బీబీనగర్ మండల పరిధిలోని లక్ష్మీదేవిగూడెంలోని ఆర్మీ ఫోర్స్ ప్రిపరేటరీ డిగ్రీ మహిళా కళాశాలను ఆర్మీ కళాశాలను మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌కు తరలించారని ఆ కళాశాలను తిరిగి యాదాద్రి భువనగిరి జిల్లాకు తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు.

బస్సులు ఆపాలని వినతి



డిపో మేనేజర్ మురళీకృష్ణకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట: వివిధ ప్రాంతాల నుంచి యాదగిరిగుట్టకు వచ్చే ఆర్టీసీ బస్సులను పట్టణంలోని బస్‌స్టేషన్‌లో ఆపాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, మండల కార్యవర్గ సభ్యులు మాటూరి మల్లయ్య, నాయకులు తుమ్మల ఇస్తారి, సామల శ్రీను, శంకర్, ఆర్ మహేందర్, మల్లు స్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతిపై అవగాహన కల్పించాలి

చౌటుప్పల్ : విద్యార్థులకు చిన్నతనం నుంచే ప్రకృతిపై అవగాహన కల్పించాలని ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు అన్నారు. యూకేజీ నుంచి ఒకటవ తరగతికి ప్రమోట్ అవుతున్న పాఠశాలల ప్రాథమిక విభాగానికి చెందిన విద్యార్థులకు శుక్రవారం సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలనలో పాల్గొన్న పాఠశాల చైర్మన్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

వైభవంగా రథోత్సవం



లక్ష్మీచెన్నకేశవస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుజ్జ గ్రామంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి రథోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో చక్రస్నానం కా ర్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆల య కమిటీ సభ్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.